


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 02 | నవంబర్ | 2025 | పేజీలు: 08


## ఉత్పాదకతను పెంచే ప్రణాళికలు అవసరం

**వ్యవసాయ,అనుబంధ రంగాలు ఉత్పాదకతను పెంచాలి**

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

2



# బిల్డర్లకు హైడ్రా చుక్కలు

**రూ.20 కోట్ల భూమికి రక్షణ**

## నకిలీ పత్రాలతో అనుమతులు

## అక్రమ భవంతులపై హైడ్రా కొరడా

## ప్రజావాణిలో పిర్యాదు హైడ్రా కూల్చివేతలు



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి :** అండ ఉంటే కొండను పాకేయొచ్చు. తిమ్మిని బమ్మి చేసి భూములు కొట్టేయొచ్చు. పలుకుబడి ఉంటే ఎందాకైనా ఆక్రమించొచ్చు. నకిలీ పత్రాలతో రాజకీయ నేతలు, అధికారుల అండతో భారీ భవంతిని నిర్మించేందుకు ఓ బిల్డర్ ఉపక్రమించాడు. నకిలీ పత్రాలతో అనుమతులు పొందారు. ఇక అనుమతులు రాగానే భారీ భవంతి నిర్మాణానికి ఒడిగట్టాడు. ఆ నోటా ఈ నోటా తిరిగి ప్రజావాణి ఫిర్యాదు వరకు వెళ్లింది. హైడ్రా కమీషనర్ రంగనాథ్ రంగ ప్రవేశంతో రూ. 20 కోట్ల భూమికి రక్షణ లభించింది. వివరాల్లోకి వెళితే మియాపూర్ లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. 100, 101 సర్వే నంబర్ లలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మిస్తున్న భారీ అక్రమ భవనాన్ని హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. భారీ భవంతిని నేలమట్టం చేశారు. ఫెన్సింగ్ తొలగించి దాదాపుగా రూ.20 కోట్ల విలువ చేసే స్థలాన్ని ఆక్రమించి, నకిలీ పత్రాలు సృష్టించి ..మిగతా 2లో

## రక్త దాతలు... ప్రాణ దాతలు

**అమరుల త్యాగాలు వెలకట్టలేనిది**

**ఎస్పీ డి. జానకి**



**జడ్చర్ల , అక్షిత ప్రతినిధి :** అమరవీరుల స్మారక వారసవాల్లో భాగంగా రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జడ్చర్ల రూరల్ సర్కిల్ సంబంధిత మూడు మండలాల ప్రజలు, యువకులు మరియు పోలీస్ సిబ్బంది కలిసి మొత్తం 85 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ..మిగతా 2లో





## మత్స్యగిరి కొండకు ఆధ్యాత్మిక శోభ

**రెండవ రోజు లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలు**

**వలిగొండ/ అక్షిత న్యూస్:** వెంకటాపురంలో వెలిసిన శ్రీ మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగాకొనసాగుతున్నాయి. ఇట్టి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైనా శనివారం నాడు విశ్వక్సేన ఆరాధన పుణ్యహావాచనం, యాగశాల ప్రవేశం చతుస్థానార్చన అగ్ని ప్రతిష్ట ద్వారానే ధ్వజ కుంభ ఆరాధన మూర్తి కుంభారాధన నిత్య హెూమాలు ..మిగతా 2లో

## కష్టాల్లో రైతులకు తోడు

**ఆపదలో ఆపన్న హస్తం**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** రైతులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకుని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్ తెలిపారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన రైతు ..మిగతా 2లో

## ఉత్పాదకతను పెంచే ప్రణాళికలు అవసరం

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** వ్యవసాయ అనుబంధాల రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుపై వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, హార్టికల్చర్, మత్స్య శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఆయా రంగాల ఉత్పాదకతలను పెంచేలా అన్ని పారామిటర్స్ కూడిన డాక్యుమెంటేషన్ కు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.జిల్లాలో ఆ పథకం అమలు కోసం మన జిల్లాకు కేంద్రం నుంచి ఓ ప్రత్యేక (ఐఏఎస్)అధికారి వస్తున్నారని,అందరూ తమ తమ శాఖల పూర్తి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అధికారులు సాయిబాబా, జాన్ సుధాకర్, రహమాన్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## రక్త దాతలు... ప్రాణ దాతలు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా ఎస్పీ డి. జానకి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... "రక్తదానం ఒక గొప్ప మానవీయ సేవ. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు భద్రత కల్పించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉండాలి. ఇంతమంది స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం చూసి ఆనందంగా ఉంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిపీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్సై శివానందం గౌడ్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, మిడ్జిల్ ఎస్ఐ శివనాగేశ్వర నాయుడు మరియు జడ్చర్ల రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్ మండలాల ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కష్టాల్లో రైతులకు తోడు

**మొదటి పేజీ తరువాయి...**

ఆర్ చంద్రయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును అదనపు కలెక్టర్ అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా, కోతకోట మండలం చెందిన ఆర్. చంద్రయ్య అనే రైతుకు సంబంధించిన రైతు 25 మేకలు ఆగష్టు 7న, గులికల మందు తినడం వల్ల దురదృష్టవశాత్తు చనిపోగా, ఆయన ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నరన్నారు. రైతు వినతిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ తరఫున రైతుకు రూ.1.5 లక్షల సిఎంఆర్ఎఫ్ మంజూరు చేయించి చెక్కును అందజేసినట్లు తెలిపారు.

## మత్స్యగిరి కొండకు ఆధ్యాత్మిక శోభ



**మొదటి పేజీ తరువాయి...**

(పూర్ణాహుతి సేవ) శేష వాహన సేవ నిర్వహించారు. అదేవిధంగా ధ్వజారోహణం (గరుడ ముద్దలు)బలిహరణం నివేదన తీర్థప్రసాద గోష్టి వంటి ఆరాధన కార్యక్రమాలను బ్రాహ్మణోత్తులచే నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాద్రి మోహన్ బాబు తెలిపారు. అంతేకాకుండా కళాకారులచే ఒగ్గడోలు బోనాల కోలాట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు కొడితల కరుణాకర్ బండి రవికుమార్ ఈతాప రాములు అర్చకులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు

**4,600 మె.ట ధాన్యం కొనుగోలు**


**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లగొండ జిల్లాలోని పది మండలాల పరిధిలో కొంతమేరకు తడిసినటువంటి వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలోని వివిధ కొనుగోలు కేంద్రాల్లో సుమారు 4,600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం తడిసినట్లు పేర్కొన్నారు.

రైతులు స్వయంగా ఆ ధాన్యాన్ని కొంతమేరకు ఆరబెట్టినప్పటికీ, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు సుమారు 2,653 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా, ఆ ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను టాబ్ ఎంట్రీల ద్వారా నమోదు చేసి, వారికి రావలసిన మొత్తం డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. రైతులు అధైర్యపడవద్దని జిల్లా యంత్రాంగం భరోసా ఇస్తోందని,రైతులు తమ పంటను సరైన విధంగా ఆరబెట్టి, తగిన తేమ శాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తరలించాలనీ కోరారు.జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ నిర్వాహకులకు తగు సూచనలు ఇస్తున్నారని. తనతో పాటు అదనపు కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ చేయడంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని ఆమె వెల్లడించారు.

# బిల్డర్లకు హైడ్రా చుక్కలు



**మొదటి పేజీ తరువాయి...**

ఆ పత్రాలతో అనుమతులు పొంది అక్రమార్కులు రాజకీయ నాయకుల అండ దండలతో నిర్మాణం చేపట్టారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వేనెంబర్ 337, 338 ల పక్కన ఆనుకుని ఉన్న రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ లోని సర్వేనెంబర్ 100, 101లో ప్రభుత్వ స్థలం ఉంది. అమీన్పూర్ సర్వేనెంబర్ 337 338 లలో ఉన్న హుడా అప్రూవ్ లేఔట్ లో 400 గజాల విస్తీర్ణం గల 126 ప్లాట్ నెంబర్ ను భాను కన్ స్ట్రక్షన్ యజమానులు కొనుగోలు చేశారు. దీనికి ఆనుకొని మియాపూర్ సర్వేనెంబర్ 101 లోని హెచ్ఎండిఏ ప్రభుత్వ స్థలాన్ని 473 గజాల మేర ఆక్రమించారు. ఆక్రమించిన స్థలానికి 126/డి , 126/పార్ట్ 126/సి పేరుతో ప్లాట్లను సృష్టించారు. అనంతరం మొత్తం 873 గజాల విస్తీర్ణానికి అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి నుంచి అనుమతులు పొందారు. సదరు అనుమతుల కోసం నకిలీ ఎల్ఆర్ఎస్ ను సైతం సృష్టించారు. చివరికి ఎల్ఆర్ఎస్ కోసం చెల్లించే డిడిని సైతం నకిలీది సృష్టించిన కేటుగాళ్లు దర్జాగా ఐదంతస్తుల భవన నిర్మాణాలు చేపట్టారు. 2014లో ఎల్ఆర్ఎస్ మంజూరైనట్లు నకిలీ పత్రాలను సృష్టించి అనుమతులు పొందారు. కాగా సర్వే నెంబరు 101 హెచ్ఎండిఏ ప్రభుత్వ స్థలం ఆక్రమణపై హెచ్ఎండిఏ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు 473 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టినట్లు తేల్చారు. ఈ మేరకు నకిలీ ఎల్ఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ డిడిని సృష్టించిన భాను కన్ స్ట్రక్షన్ యజమానులు ఎల్లారెడ్డి తదితరులపై ఇప్పటికే అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు శనివారం సర్వే నెంబర్ 101 హెచ్ఎండిఏ ఆధీనంలోని ప్రభుత్వ స్థలంలో 473 గజాల విస్తీర్ణంలో చేపట్టిన ఐదంతస్తుల అక్రమ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేశారు. భారీ యంత్రాలు, పోలీసు బందోబస్తు మధ్య ఈ కూల్చివేతలు సాగాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సిఐ బాలగోపాల్, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు దగ్గర ఉండి ఈ ఆపరేషన్ ను చేపట్టారు.

# సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

**సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలి**

**జాతీయ ఆర్గానిక్ రైతుల సంత ప్రారంభం..**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :** ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడ్రన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. తరువాత, ఎమ్మెల్యే, కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.



# పుట్టెడు దుఃఖంలో రైతులు

**తడిసిన ధాన్యంతో రైతు విల విల**

**సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలభావి పిఏసిఎస్ఏ కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను పరామర్శించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, జగదీష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ చూసినా హృదయ విధారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో రైతులు విలవిలలా డుతున్నారన్నారు. ప్రభుత్వం చేతకాని తనం ఓ వైపు, ప్రకృతి ప్రకోపం ఓ వైపు అన్నదాతలు బలైయ్యారు. జిల్లా మంత్రులు కమిషన్లు, సంపదన మీదనే దృష్టి సారించారు. విదేశీ టూర్ల ల్లో జల్సాలు చేస్తున్నారు. దోచుకో వడం మీదనే వారి దృష్టి అంతా. రైస్ మిల్లర్ల వద్ద కోట్ల రూపాయల లంచాలు మింగి వారికి సాగిల పడ్డారన్నారు.ఫలితంగా మిల్లర్లు రైతులను పిక్కు తింటున్నారు. ఎక్కడ చూసినా మొలకలు వచ్చిన డాన్యం కనబడుతుంది. పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కేసీఆర్ సర్ సీఎంగా వున్నప్పుడు నిబంధనలు అన్ని పక్కన పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని పత్తిని మొతం కొన్నాము. మరి ఇప్పుడెమో ప్రభుత్వం రైతులను ఏడిపిస్తున్నది. యూరియా కొరతతో కొన్ని రోజులు ఏడిపించింది. ఇప్పుడు ధాన్యం కొనక ఏడిపిస్తున్నది. తుఫాన్ తో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలి. తడిసిన ధాన్యాన్ని కూడా షరతులు లేకుండా కొనాలి. లేకుంటే బిఆర్ ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తం. రైతులు కూడా బయటికి వచ్చి మంత్రులను ఎమ్మెల్యేలను వెంటపడి నిలదీయాలి. ఎక్కడికక్కడ ప్రశ్నించాలి. తిరుగుబాటు చేస్తేనే న్యాయం జరుగుతుంది. జగదీష్ రెడ్డి. జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్ట మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ జెడ్పిటిసిలు తండు సైదులు గౌడ్ తుమ్మల లింగస్వామి మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, మాజీ కౌన్సిలర్ లు, రావుల శ్రీనివాసరెడ్డి, మారగొని గణేష్, పెరిక యాదయ్య, రామ్ రెడ్డి, బీపంగి కిరణ్, రాపోలు వెంకటేశ్వర్లు, కొమ్ము గిరి, తదితరులు వెంట ఉన్నారు.

## అస్తవ్యస్తంగా ఐదు రూపాయల భోజనం

**అన్నపూర్ణ భోజనం ఆగమాగం**



**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ తో కలిసి పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన అన్నపూర్ణ ఐదు రూపాయల భోజనం ఎంతో మంది పేదలకు కడుపు నింపుతుంటే, మరొకపక్క భోజనం క్యాంటీన్ తాళం వేసుకొని తాళం ఇవ్వకుండా జానెడు పొట్ట కోసం రెక్క ఆడితే గాని డొక్కాడని పేదల జీవితాల్లో రోడ్డు పక్కన ఎర్రటి ఎండలో చాలీచాలని కూరలతో శనివారం చారు మాత్రమే అని సమాధానం చెప్పు అది కూడా ఒకసారి అని తాగడానికి , చేతులు కడుక్కోవడానికి నీటి వసతి లేక తిన్న తర్వాత విస్తార్లు వేయడానికి కనీసం డబ్బా కూడా లేకుండా చాలా అధ్వానంగా ఉర్సు దుర్గా వద్ద గల అన్నపూర్ణ ఐదు రూపాయల భోజనం వద్ద అవస్థలు పడుతున్న ప్రజలు. అన్నపూర్ణ భోజనం నిర్వహించి సిబ్బందికి అందుబాటులో లేక భోజనం పెట్టే క్యాంటీన్ డబ్బా తాళం చెవి ఇవ్వకుండా నిర్లక్ష్యంతో వ్యవహ రిస్తూ ఇటు సిబ్బందిని అటు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ పద్ధతి మార్చుకొని నిర్లక్ష్యం వహించకుండా, ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ, సక్రమంగా భోజనాన్ని అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.తాము సొంతంగా భోజనం పెడుతున్నట్టు తినే వారంతా దిక్కు లేక వారి దానధర్మాలతో బ్రతుకుతున్నట్లు వ్యవహరిస్తున్నారు భోజనం వడ్డించే కార్మికులు ప్రజలు ఐదు రూపాయల భోజనం చేసే పేదలకు గౌరవంగా భోజనం చేసే విధంగా స్థానిక నిర్వహకులు చర్యలు తీసుకొని తినే బుక్కడు బువ్వను ప్రశాంతంగా తినేలా చూడాలని కోరుతున్నారు.

# డిసిసి అధ్యక్ష పదవికి సరైన నాయకుడు

# అర్ధ సుధాకర్ రెడ్డిలివెల్చాల్ గ్రామ మైనార్టీ నాయకులు శఫి



**వికారాబాద్, అక్షిత బ్యూరో.** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా అర్ధ సుధాకర్ రెడ్డిని నియమించాలని మోమిన్ పేట్ మండలం సీనియర్ యువ నాయకుడు ఇంజనీర్ శఫి పేర్కొన్నా రు. సాటర్డే ఆయన మీడియాతో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి అన్ని విధాలా అర్హుడని, అందుకు వికారా బాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అభిప్రా య సేకరణలో అర్ధ సుధాకర్ రెడ్డి ముందంజలో ఉన్నారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి వికారాబాద్ పట్టణ అధ్యక్షులుగా ఉంటూ ప్రజలకు అండగా, ప్రసాదన్న గెలుపే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి వికారాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల సేవకుడిగా పేరు పొందిన సుధాకర్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని వికారాబాద్ జిల్లా ప్రజల తరుపున రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులను డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పది సంవ త్సరాలు అధికారంలో ఉన్నప్పుడు సుధాకర్ రెడ్డి పై దాదాపు 25 అక్రమకేసులు పెట్టి ఎన్నో ప్రలోభాలకు గురి చేసినప్పటికీ, మాజీ ఎమ్మెల్యే కూడా సుధాకర్ రెడ్డి ఇంటికి వచ్చి బి ఆర్ ఎస్ పార్టీ లోకి రావాలని మీకు ఏమి కావాలన్న, ఏ పదవి కావాలనా ఇస్తామని చెప్పినా కూడా నాకు మీ పదవులు వద్దు మీ పార్టీ వద్దు నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా, ప్రసాదన్న కోసం, ప్రజల కోసం పని చేస్తానని తేల్చిచెప్పిన దమ్మున్న కాంగ్రెస్ పార్టీ యాంగ్ అండ్ డైనమిక్ లీడర్ సుధాకర్ రెడ్డి అని శఫి అన్నారు. ఇలాంటి నిక్కార్సైన నాయకుడికి డిసిసి అధ్యక్ష పదవి ఇస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

# వైభవంగా స్వామి వారికి లక్ష పుష్పార్చన



**యాదగిరిగుట్ట అక్షిత న్యూస్:** యాదగిరిగుట్ట, ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో మంగళవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ అర్చకు లు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వామి అమ్మ వార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి వివిధ రంగురంగు పూలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఈవో భాస్కర్ రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో గల్లంతైన వలలు పుట్టిల్లు

**ఏడాదిలోనే రెండు సార్లు గల్లంతు**

**ప్రభుత్వం వలలు పుట్టిలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని తాహసిల్దార్ కి వినతి**



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-** మొంథా తుఫాను ప్రభావంతో కృష్ణా నదిలో గల్లంతైన మత్స్యకారుల వలలు పుట్టీలు,మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సత్రశాల కృష్ణా నదిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగుడంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు పుట్టీలు మర బోట్లు గల్లం తయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు దేవుడు మాట్లాడుతూ అడవి దేవులపల్లి కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు 25 మంది మత్స్యకా రులు జీవనం కొనసాగిస్తున్నామన్నారు.

ఈ ఏడాదిలో ఆగస్టు నెలలో సత్రశాల డ్యాంకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు పుట్టిలు కృష్ణా నదిలో గల్లంత య్యాయి,మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వరదలు రావడంతో వలలు,పుట్టిలు వరద తాకిడికి గల్లంతయాయన్నారు.ఈ ఏడాదిలో రెండు సార్లు వలలు పుట్టిలు గల్లంతు కావడంతో మరింత ఆందోళనకు గురయ్యామన్నారు.మత్స్యశాఖ అధికారులు స్పందించి,నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# డిసిసి అధ్యక్ష పదవికి సరైన లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్, అక్షిత బ్యూరో :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా అర్ధ సుధాకర్ రెడ్డిని నియమించాలని వికారాబాద్ మున్సిపాలిటీ గంగారం 16వ వార్డు సీనియర్ నాయకుడు నాగరాజు పేర్కొన్నారు. శని వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి అన్ని విధాలా అర్హుడని, అందుకు వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో అర్ధ సుధాకర్ రెడ్డి ముందంజలో ఉన్నారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి వికారాబాద్ పట్టణ అధ్యక్షులుగా ఉంటూ ప్రజలకు అండగా, ప్రసాదన్న గెలుపే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తన్నారు. వికారాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల సేవకుడిగా పేరు పొందిన సుధాకర్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని వికారాబాద్ జిల్లా ప్రజల తరుపున రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులను డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు సుధాకర్ రెడ్డి పై దాదాపు 25 అక్రమకేసులు పెట్టి ఎన్నో ప్రలోభాలకు గురి చేసినప్పటికీ, మాజీ ఎమ్మెల్యే కూడా సుధాకర్ రెడ్డి ఇంటికి వచ్చి బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని మీకు ఏమి కావాలన్న, ఏ పదవి కావాలనా ఇస్తామని చెప్పినా కూడా నాకు మీ పదవులు వద్దు మీ పార్టీ వద్దు నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా, ప్రసాదన్న కోసం, ప్రజల కోసం పని చేస్తానని తేల్చిచెప్పిన దమ్మున్న కాంగ్రెస్ పార్టీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సుధాకర్ రెడ్డి అని అన్నారు. ఇలాంటి నిక్కార్సైన నాయకుడికి డిసిసి అధ్యక్ష పదవి ఇస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఖచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీయే..

**శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తమ ధీమాను వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం రోజున షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామంలోని వివేకానంద నగర్ కాలనీ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో తెలంగాణ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ ,మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా మొదలగు వారితో తో కలిసి ప్రచారం చేయడం జరిగింది.ప్రచారం లో భాగంగా సాయిబాబా శ్రీమతి సునీత గోపినాథ్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. ఖచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు.అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థి మాగంటి సునీత కు స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురబోయేది బిఆర్ఎస్ జెండాయే అని తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం తో కాంగ్రెస్ పార్టీ పతనం ఆరంభం అవ్వడం ఖాయమని సాయి బాబా జోస్యం చెప్పారు.

# మంజీర నీటిని కాలుష్యం నుంచి కాపాడాలి

**సింగూర్, మంజీర బ్యారేజీలకు మరమత్తులు చేపట్టాలి**

**డ్యాం సెఫ్టీ నిబంధనలు పాటించనిఅధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**




**మెదక్, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్ మహానగరానికి, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు త్రాగు నీటిని అందిస్తున్న సింగూర్ ప్రాజెక్ట్, మంజీరా బ్యారేజ్ మరమత్తులు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్ల పల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ యస్.ఈ పోచమల్లుకు వినతిపత్ర ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ సామర్థ్యం

30 టిఎంసీలు ఉండగా ప్రస్థుతం మరమత్తుల కారణంగా 17 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుందన్నారు. ఈ కాలంలో అధికారుల నిర్లక్ష్యం వలన సుమారు 240 టిఎంసీల నీరు వృధాగా పోయిందన్నారు.ఈ ప్రాజెక్ట్ క్రింది సాగు కావాల్సిన సుమారు 40వేల ఎకరాలు కాలేదన్నారు.ప్రాజెక్ట్ పైన జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాలకు మంచినీటితో పాటు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయన్నారు. వీటిపై వేలాది మంది రైతులు, ప్రజలు ఆధారపడి ఉన్నా రు. సెంట్రల్, రాష్ట్ర డ్యాం సేఫ్టి అధికారులు నివేదికలు ఇచ్చినా ఇరిగేషన్ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శిం చారు.దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. మరమత్తులకు తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు. సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ, కుడి కాల్వల పనులు పూర్తిస్థా యిలో చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టు. మరమ్మతుల సందర్భంగా జిల్లాకు ఎలాంటి నీటి ఎద్దడి రాకుం డా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు. మంజీరా నది పరిశ్రమ వ్యర్థ పదార్థాలతో కాలు ష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేపలు, పశువులు మృత్యువాత పడుతు న్నాయని, పంటలు నాశనమవుతున్నాయని అన్నారు. గుర్రపుడెక్క పెద్దఎత్తున పెరుగుతుంద న్నారు.

సంగారెడ్డి జిల్లాకు గుండెకాయలాంటి మంజీర నదిని కాపాడే విధంగా చర్యలు తీసుకోవా లని కోరారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు యం.నర్సింలు, రేవంత్, కృష్ణ, అశోక్, ప్రవీణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మహా నగరాన్ని వరద ముంపు నుండి కాపాడండి

**లేఖ ద్వారా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన ప్రజా వేదిక...**



**హనుమకొండ అక్షిత ప్రతినిధి :** తరచూ వరద ముంపుకి గురవుతున్న వరంగల్ మహా నగరాన్ని వరద ముంపు నుండి కాపాడాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినారు. ముఖ్యమంత్రికి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ 2021 తరువాత ఇప్పటికీ నాలుగు పర్యాయాలు వరంగల్ మహానగరం వరద ముంపకి గురై ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా పేద ప్రజలు ఇళ్లు కోల్పోవడం ఆస్తి నష్టం కూడా జరుగుతుంది కాబట్టి వరదలు వచ్చిన తరువాత చర్యలు చేపట్టే బదులు వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని లేఖలో విజ్ఞప్తి చేసినారు. 2021 వరదల సందర్భంగా వరంగల్ నగరాన్ని సందర్శించిన నాటి పురపాలక శాఖ మంత్రి ఆక్రమణల తొలగింపుకి కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి ఆక్రమణలను తొలగించి మూడు నెలలలో పరిష్కారం చూపెడతామని హామీ ఇచ్చారు కానీ ఆ హామీ నెరవేరలేదు ఆక్రమణలు తొలగించలేదు. ఆరు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వరంగల్ లో అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం 4170 కోట్ల రూపాయలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంకా నిర్మాణం కోసం ఎలాంటి ప్రయత్నాలు ప్రారంభం కాలేదు. అధికారుల అశ్రద్ధ నిర్లక్ష్యం పట్టింపులేని ధోరణి వలన డిజాస్టర్ మేనేజ్మెంట్ వైఫల్యంతో వరంగల్ నగరం తరచూ వరద వంపుకి గురవుతుంది కాబట్టి ఇప్పటికైనా వరదముంపుకి గురి కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసినారు. తుఫాన్ వలన దెబ్బతిన్న రహదారులను పునర్ నిర్మించాలి అలాగే మొంత తుఫాన్ వలన ఇళ్లు కోల్పోయిన వారికి ఆస్తి నష్టం జరిగిన వారికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ధారబోయిన సతీష్, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, యశ్వంత్ యాదవ్, నరేందర్,డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# 18 రాష్ట్రాల్లో ఎస్సీలు, తెలంగాణలో రజకులు బీసీలా

**టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర ముఖ్య సలహాదారు డా.పాలడుగుల సురేందర్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :** ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం ఒకే వృత్తి ఒకే రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ముఖ్య సలహాదారులు డా, పాలడుగుల సురేందర్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ హాజరై మాట్లాడుతూ 78 సం.ల స్వాతంత్ర్య భారత దేశంలో ఒకే వృత్తి చేసే దోబీలకు భిన్న రిజర్వేషన్ లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉందని కాబట్టి ఒకే రిజర్వేషన్ ను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దోబీల స్థితిగతులను గమనించి 56/1984 ఆర్డినెన్సును జారి చేసినప్పటికీ దురదృష్టవశాత్తు 11 రాష్ట్రాలు చేరకపోవడం నేడు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని రజకులపై సాంఘిక బహిష్కరణలు, హత్యాచారాలు , హత్యలు ,దూషణలు ఇలా సమాజంలో మానసికంగా ఆవేదన చెందుతున్నారని అంతేకాకుండా పుట్టుక నుంచి చావు వరకు శుభ అశుభ కార్యక్రమాలు ఇలా అనేక అంటరాని పనులు నేటికీ చేస్తున్న ఏకైక కులం రజకులు కాబట్టి మిగతా రాష్ట్రాలలాగే తెలుగు రాష్ట్రాల రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. కార్యక్రమంలో రచయిత చట్ల వెంకన్న, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల అనీల్ రాజ్, ఐనవోలు మండల అధ్యక్షులు చాగంటి హన్మయ్య,మాదరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# శామీర్ పేట్ చెరువులో
# ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం

**చెరువులో 2లక్షల 50 వేల చేప పిల్లలు విడుదల**

**మనిషికి మంచి ప్రొటీన్ అందించే ఆహారం చేపలే**

**మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**చెరువులో మొత్తం 7లక్షల 20 వేల చేప పిల్లలు వదులుతాం**

**మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ అధికారిని సుకీర్తి**







**మేడ్చల్, అక్షిత ప్రతినిధి** మనిషికి ఆరోగ్య పరంగా మంచి ప్రోటీన్ అందించే ఆహారం చేపలే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం శామీర్ పేట్ పెద్ద చెరువులో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ వంద శాతం సబ్సిడితో చెరువులలో ఉచిత చేప పిల్లలను వదలడం సంతోషంగా ఉందన్నారు. బెంగాల్లో చేపలను జలపుష్పాలు అంటూ వెజిటేరియన్లు కూడా తింటారని గుర్తు చేశారు. కోట్ల మంది దీనిమీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గతంలో చెరువుల మీద కాంట్రాక్టర్ల పెత్తనం ఉండేదని, మత్స్యకారులకు చెరువుల మీద అధికారం లేకుండా చేశారన్నారు. మత్స్యకారులు కాంట్రాక్టర్ కి బ్రోకర్ కి చేపలు పట్టించే కూలీలుగా మాత్రమే పని చేసేవారని, తెలంగాణ వచ్చిన తర్వాత వీటికి స్వస్తి పలికి సొంత సొసైటీ మెంబర్లు మాత్రమే చేపలు పట్టుకుని అమ్మాలి అని నిబంధన తీసుకొచ్చామని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ మత్స్యకారులకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారన్నారు. గుజరాత్ లో ఎవరు ప్రభుత్వంలో ఉండాలి అనేది మత్స్యకారులే నిర్ణయిస్తారని చెప్పారు. ప్రభుత్వ భూములు ఇస్తే మత్స్యకారుల సొసైటీలకు బిల్డింగ్ కట్టించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా మత్స్య అధికారి సుకీర్తి, జిల్లా మత్స్య పారిశ్రామిక అధ్యక్షుడు మన్నె రాజు, ఉపాధ్యక్షుడు మోహన్ కృష్ణ, డైరెక్టర్ వెంకటేష్, దేవేందర్, రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**7లక్షల 20 వేల చేప పిల్లలు వదులుతాం**

మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ అధికారిని సుకీర్తి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మత్స్యకారుల అభివృద్ధి కోసం చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ అధికారిని సుకీర్తి అన్నారు. శామీర్ పేట్ పెద్ద చెరువులో 7 లక్షల 20 వేల చేప పిల్లలను వదలడం జరుగుతుందని తెలిపారు. శనివారం శామీర్ పేట్ చెరువులో 2 లక్షల 50 వేల చేప పిల్లలను విడుదల చేశామన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో మిగతావి వదులుతామని చెప్పారు. మూడు రకాల చేపలు బొచ్చులు, రవ్వులు, మెరిగ లను వదలడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు, జిల్లా మత్స్య శాఖ అధికారిని సుకీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో రహ్మత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం..

**ఉదయ్ కిరణ్, టీం సభ్యుల ఇంటింటి ప్రచారం..**




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ప్రచార కార్యక్రమంలో భాగంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , వారి టీం సభ్యులు రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగసాయి తదితరులతో కలిసి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని కార్మిక్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ దృష్టికోణం గురించి వివరించారు. ఈ ప్రచారంలో భాగంగా, మహిళల కోసం ఉచిత బస్ ప్రయాణం, పబ్లిక్ హెల్త్ సదుపాయాల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు, బీదలకు గృహ సదుపాయాలు వంటి ముఖ్య పథకాలను ప్రజలకు తెలియజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ , ఆయన బృందం ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజా సేవా తపన, సమాన అభివృద్ధి పట్ల అంకితభావం, పారదర్శక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా హస్తం గుర్తు కి ఓటు వేయాలని ఇంటికి ఇంటికి ప్రచారం చేసారు. ప్రజలు ఉత్సాహంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీపై తమ విశ్వాసాన్ని మరోసారి వ్యక్తపరిచారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల విశ్వాసం మరియు కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణకు ప్రతిబింబంగా నిలిచింది, తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ దిశగా ప్రజల మద్దతు మరింత బలపడింది అని కాంగ్రెస్ పార్టీ ఖాతాలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# విద్యాసంస్థలను తరలించవద్దని ఎండలోనే నిరసన దీక్ష

**టెంటు వేసేందుకు సిద్ధమైన (కేడిపి జెఎసి) నాయకులు**

**నిరసన దీక్షకు పర్మిషన్ లేదన్న పోలీసులు**





**కొడంగల్,అక్షిత ప్రతినిధి :** కొడంగల్ మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 20 రోజులుగా అనేక రూపాలలో నిరసన వ్యక్తం చేస్తూ శనివారం కోడంగల్ లోని అంబేద్కర్ చౌరసాలో కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నిరసన దీక్షకు పిలుపునివ్వగా టెంటు వేసేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు అడ్డుకొని సామాగ్రిని పోలీస్ స్టేషన్ కు తరలించారు, కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు ఎండలోనే నిరసన దీక్షను కొనసాగించారు, కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నిర్వహిస్తున్న నిరసన దీక్షకు బిఆర్ఎస్ నర్మదా కిష్టప్ప, కన్నోజు వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటించి వారితో కలిసి నిరసన వ్యక్తం చేశారు,

ఈ సందర్భంగా కేడీపీ జేఏసీ కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, బుస్స చంద్రయ్య, నర్మద కిష్టప్ప లు మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు నిర్ణయం ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు సమాచారం ఇవ్వకుండా తరలిస్తున్నారని పుకార్లతో 20 రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు, అప్పాయి పల్లి లో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల, పాత కోడంగల్ లో ఏర్పాటు చేస్తామన్న సమీకృత గురుకులాలను ఎందుకు తరలిస్తున్నారు చెప్పాలన్నారు, కొడంగల్ అభివృద్ధి జరుగుతాదనుకుంటే ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందన్న చందంగా ఉందన్నారు, రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు కోడంగల్ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని చెప్పి ఇప్పుడు తీసుకువచ్చిన విద్యాసంస్థలను తీసుకెళ్లడం ఈ ప్రాంతం పట్ల చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు, కోడంగల్ ప్రాంత ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంతం నుండి కావడంతో కొడంగల్ అభివృద్ధి జరుగుతుందని అనేక ఆశలు పెట్టుకుంటే వారి ఆశలు నిరాశలు అవుతున్నాయన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల ఇక్కడే ఏర్పాటు చేస్తాము అనే వరకు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపును ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలుపాలన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు,ఈ కార్యక్రమంలో కెడిపి జేఏసీ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్ బాబు. భీమరాజు. మాసాని వెంకటయ్య. సూర్య నాయక్. రవీందర్ నాయక్ చిన్నయ్య, ఎమ్మె హఫీజ్ షాకీర్, కూర వెంకటయ్య, కృష్ణ, కిషన్ సింగ్, కుదురుమళ్ళ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దూదేకుల మద్దతు

**షేక్.బడే సాహెబ్ దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఈనెల 11న జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దూదేకుల కులస్తుల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నట్లుగా సంఘ సమావేశంలో తీర్మానం చేశామని తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ పేర్కొన్నారు ముఖ్యంగా స్థానిక అభ్యర్థిగా ఉన్న బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.

# కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

**అయ్యప్ప మాల దీక్షలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయి**

**కార్తీక మాసంలో చేసే పూజలకు ముక్కోటి దేవతల అనుగ్రహం లభిస్తుంది**

**గురుస్వామి మహా లక్ష్మయ్య**



**కోదాడ అక్షిత ప్రతినిధి** కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు చేసే పూజలు అన్నదానాలు పుణ్య కార్యాలని ముక్కోటి దేవతల అనుగ్రహం లభిస్తుందని మహా లక్ష్మయ్య గురు స్వామి అన్నారు కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు స్వామి నివాసంలో శనివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అన్నదాత మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులు 41 రోజు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దీక్షలు చేపడతారని స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉంటుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు గురు స్వామి మహా లక్ష్మయ్య గణపతికి అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు స్వాములకు సద్ది అనంతరం రావెళ్ల కృష్ణారావు మాలతి తాళ్లూరి నరసింహారావు సరిత దంపతులచే స్వాములకు పండ్లు ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో గురు స్వాములు మల్లెల రామయ్య చలిగంటి లక్ష్మణ్ బద్రి బాధే రాము మరికంటి లక్ష్మణ్ బండి శ్రీనివాస్ గౌడ్ కన్నె స్వాములు వీటి స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బీబీ పాటిల్ జన్మదిన వేడుకలు



**మెదక్, అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్, మాజీ ఎంపీ భీమ్రావు బస్వంత్ రావ్ పాటిల్ జన్మదిన వేడుకలు హైదరాబాదులోని క్యాంప్ ఆఫీసులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లింగాయత్ సమాజ బాధ్యులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ తినిపించి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భారీ బాణసంచా పేలుస్తూ, 50 అడుగుల భారీ గజమాలతో పెద్ద ఎత్తున సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు అడిగే జగదీశ్వర్, సిహెచ్ బస్వరాజ్, శివచంద్ర కుమార్ పాటిల్, మధు శేఖర్, అన్నిశెట్టి జయప్రకాశ్, కోట గుండప్ప, సిందిరికేరి సతీష్ కుమార్, చింది బద్రీనాథ్, శివ, ఉల్లిగడ్డల శాంత్ కుమార్, చంద్రకాంత్ పాటిల్, , నవీన్ రామోజీ, గంధం శ్రవణ్ కుమార్, ప్రశాంత్ పాటిల్, పసారం శ్రీనివాస్, అరుణ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సత్యవేదను సత్కరించిన నూకల

**గ్రూప్ -1 విజేతకు సన్మానం**




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన టిఎస్పిఎస్సీ ప్రకటించిన గ్రూప్ –1 ఫలితాలలో స్థానిక హౌసింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ హైస్కూలుకు చెందిన పూర్వ విద్యార్థి కుమారి కొండిపర్తి సత్యవేదను రాష్ట్ర స్థాయిలో 269 వ ర్యాంక్ సాధించి, వనపర్తి జిల్లా అసిస్టెంట్ అడిట్ ఆఫీసర్ అయిన సందర్భంగా స్కూల్ ఆవరణలో శనివారం అభినందించారు. టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్రెడ్డి, ట్రస్మ టౌన్ ప్రెసిడెంట్ శ్రీపతి శ్రీనివాస్, విజేత తల్లి దండ్రులు కృష్ణమాచారి, శ్రీదేవి . పిల్లలు చిన్నతనం నుండే ఒక లక్ష్యం తో చదివితే, తప్పకుండా విజయం సాధిస్తారని ఎంఇఓ పేర్కొన్నారు. మిర్యాలగూడ అమ్మాయికి ఈ స్థాయి రావటం చాలా సంతోషంగానూ, గర్వంగానూ ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ పాఠశాలలో సత్యవేద నర్సరీ నుండి టెన్త్ వరకు చదివిందని చాలా చురుకుగా ఉండేదన్నారు. చిన్నతనం నుండి పట్టువదలకుండా అన్ని సబ్జెక్ట్ లలో బాగా చదివి, తరగతిలో, స్కూలులో తన తోటి విద్యార్థులకు ఒక ఆదర్శంగా, ప్రేరణగా ఉండేది, మంచి క్రమ శిక్షణతో అందరి టీచర్స్ తో మెలిగేదన్నారు. జీవితంలో ఉన్నత స్థాయిను అందుకోవాలంటే తపన చిన్న తనం నుండి ఆమెలో కనిపెట్టి, ఆ దిశగా ఆమెను తరచూ ప్రోత్సహిస్తుండే యాజమాన్యం, బోధనా సిబ్బంది. సివిల్ సర్వీస్ లో విజయం సాధించాలని తన ప్రయత్నం ను కొనసాగిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ట్రస్మ అధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్ మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, దానికి అనుగుణంగా యాజమాన్యం, ఫ్యాకల్టీ కూడా పలు ప్రణాళికలతో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని ఇందుకు తనకు చానా సంతోషంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ ఇంతటి ఘన విజ యాన్ని సాధించి మిర్యాలగూడ పట్టణానికి స్కూలుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చినందుకు ఆమెను మనసారా అభినందిస్తూ ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్య వేద ప్రసం గిస్తూ తనకు చిన్నతరగతుల నుండి స్కూలులో మంచి సహకారం అందిందని, ప్రిన్సిపాల్, ఇతర టీచింగ్ సిబ్బంది కూడా తనను ఎంతగానో ప్రోత్సహించే వారన్నారు. తదనంతరం విజేతను శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు.

కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెకె.జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ఐఐటీ హెడ్ ఎరగాని ప్రసాద్, టీచింగ్ సిబ్బంది విజేతను అభినందించారు.

# రోడ్ల మరమ్మతులు సత్వరమే పూర్తి చేసి రాకపోకలకు పునరుద్ధరణ చర్యలు చేపట్టండి

**మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హనుమకొండ అక్షిత ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై సర్వే త్వరగా పూర్తిచేసి ఆ నివేదికను త్వరగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం తీవ్ర వరద ప్రభావంతో హనుమకొండలోని సమ్మయ్య నగర్ పరిధిలోని కాలనీల్లో జరిగిన నష్టం పై అధికారులు ప్రాథమిక అంచనా కోసం సర్వే నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి అధికారులు, బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా అమరావతి నగర్ లో దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఇంటికి వెళ్లి నష్టం జరిగిన వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రాథమిక అంచనా కోసం చేపట్టిన ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ఏ ఒక్క ఇల్లు కూడా విడిచి పెట్టొద్దని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రాంతాల్లోని ఇండ్లు, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించగా ఆరు అగ్నిమాపక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దెబ్బతిన్న రోడ్లను సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలు సాగే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు భారీ నుండి తప్పించేందుకు సమ్మయ్య నగర్ , వివేక్ నగర్, అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు కోసం అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ముంపు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణను వేగవంతం చేయాలన్నారు. అక్కడ ఉన్న బాధిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టం వల్ల కలిగిన వివరాల నివేదికను ప్రభుత్వానికి అందించి పరిహారం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను త్వరగా మరమ్మతు పనులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఆర్ అండ్ బి డీఈలు ఉదయ్, గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షగా ప్రభుత్వ వైద్యం

### కుర్చీల కోసం పాలకుల ప్రాకులాట, పేద రోగులకు దిక్కేది???



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా ప్రభుత్వంలో గత సంవత్సర కాలంగా మందులు అందుబాటులో లేక వైద్యులు కూడా సరిగ్గా రాక దీర్ఘకాల రోగాలతో బాధపడుతున్న రోగులకు చికిత్స అందించలేక కేవలం బయటి రోగులకు మాత్రమే చూసి చిట్టీలు రాసి బయట మందులు తీసుకొని పరీక్షలు చేయించుకోవాలని చెబుతున్న వరంగల్ ఆయుర్వేద దావకాన సిబ్బంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతున్న ఉచిత వైద్యం అల్లోపతి ఆయుర్వేదం యునాని హోమియోపతి వీటిలో ప్రభుత్వం అందిస్తున్న ఏ ఒక్క వైద్యంలో కూడా పూర్తిస్థాయి వైద్యం లభించడం లేదు వరంగల్ సంబంధించి రాష్ట్ర ఆరు జిల్లాల నుంచి వరంగల్ గాంధీ దావకానకు వస్తున్న పేద రోగులకు నామమాత్రంగా ఓపి చూస్తూ ఒకటి రెండు మాత్రమే మందులు పంపిణీ చేస్తూ పేద రోగులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ వైద్యులు.

అలాగే వరంగల్ మార్కెట్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద దావకాన లో గత సంవత్సర కాలంగా పూర్తిస్థాయిలో వైద్యం నిలిచిపోయింది. దీర్ఘ రోగాలకు సంబంధించిన వైద్యం అలాగే తాత్కాలిక వైద్యం ఎక్కడ కూడా అందించడం లేదు ప్రమాదకర పరిస్థితిలో వచ్చిన పేద రోగులను వేరేచోట ప్రైవేట్ వైద్యం చేయించుకోవాలంటే వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి తమకు బడ్జెట్ రావడం లేదని తాము చెప్పిన ఇండెంట్ ప్రకారం మందులు పంపించడం లేదని వైద్యులను వైద్య సిబ్బందిని నియమించడం లేదని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఈ రకమైన వైద్యం పేద రోగులకు ఏరకంగా న్యాయం చేస్తుందో రాష్ట్రాన్ని ఏలుతున్న జిల్లా ప్రతినిధులు మంత్రులు శాసనసభ్యులు స్థానిక పాలకులు జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రభుత్వమని పదే పదే చెబుతూ ప్రజలకు అందని ద్రాక్షగా మిగులుతున్న ఈ పాలనను అనుభవిస్తున్న ప్రజా నాయకులు తెలపాలి. ఏ చిన్న పరీక్ష చేయించుకోవాలన్న వెంటనే బయట తమ కనుసందులో నడిచే డయాగ్నస్టిక్ కేంద్రాలలో పరీక్షలు చేయించుకునేలా రోగులకు సూచిస్తూ పర్సంటేజ్ యొక్క కక్కుర్తి తో పేద రోగులను ఇబ్బందుల గురి చేస్తున్న కొంతమంది నిశ్నాత వైద్యులు. తిలాపాపం తలా కొంత అన్నట్లుగా వీటి మీద నియంత్రణ చేయవలసిన జిల్లా అధికారులు బల్లకింద చేతులు చాచి పేద రోగుల పాలిట కారణభూతులవుతున్నారు. సంక్షేమం అభివృద్ధి కేవలం ఎన్నికల వాగ్దానాలు గానే మిగులుతున్నాయి తప్ప కొత్త రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 23 నెలలు గడుస్తున్న రాష్ట్రంలో విద్య వైద్యం సంక్షేమం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో ప్రజా పాలకులు విఫలమవుతున్నారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్యా వైద్యం అందించడంలో పాలకులు దృష్టి సారించాలని రాష్ట్ర నలుమూలల నుంచి దవాఖానాలను నమ్ముకుని జిల్లా కేంద్రాలకు వస్తున్న పేద రోగులకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు.





# క్రమశిక్షణతో మెలగాలి

### శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యం

### ఆర్ఐ నరసింహ



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ మైదానంలో అర్ముడు రిజర్వ్ పోలీసులు,మక్తల్ సర్కిల్ స్టాప్, హోమ్ గార్డ్ లకు వీక్లీ పరేడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్ పరేడ్ ఆర్ ఐ నరసింహ ఆధ్వర్యంలో సిబ్బంది చేసిన పరేడ్ ను, ఫుట్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి పరేడ్ పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరి యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సిబంది టర్నౌట్ ను తనిఖీ చేయడం జరిగింది.అలాగే పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆర్ ఐ నరసింహ మాట్లాడుతూ... వీక్లీ పరేడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని ప్రతి రోజు తాను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుంది అని పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ధన,మాన, ప్రాణాల రక్షణకు,శాంతి భద్రతల పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. విధులు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉంటు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పరాడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని ప్రతిరోజు తాను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయాలని, ప్రతి ఒక్కరూ ఫిట్నెస్సు అనునిత్యం కాపాడుకోవాలన్నారు పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబిం చాలన్నారు రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేయించుకోవాల న్నారు వ్యాయామాన్ని నిత్యజీవితంలోనూ భాగం చేసుకోవాలని తెలిపారు.ఈ వీక్లీ పరేడ్ కార్యక్రమ ంలో మక్తల్ పోలీసు అధికారులు, సిబ్బంది సీఐ రామ్ లాల్, ఎస్ఐలు ఎస్ ఎం నవీద్,అశోక్ బాబు, రమేష్, శివ శంకర్, రేవతి, మద్దయ్య,శ్వేత,శిరీష, ఆర్ముడు పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ మొదలవారు పాల్గొన్నారు.

## ఘనంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు..

### రైతుల సహాయార్థం లక్షా పదహారు రూపాయల నిధుల సేకరణ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణం లో విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య పండుగ వాతావరణలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా, డా. వీరేంద్ర చౌదరి ప్రేరణతో, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ల మండలి, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు కలిసి మహోన్నతమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. రైతుల సహాయార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా అసాధారణంగా 1,00,116 రూపాయలు సేకరించారు.నిధుల సేకరణ: త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు: ప్రతి సంవత్సరం లాగే, సేకరించిన ఈ మొత్తాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి ఆయన ద్వారా రైతులకు అందజేయనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు.

**పర్యావరణ హితమైన వేడుక!**

ప్రస్తుతం అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉల్లాసంగా పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్ను కోసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా.వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రైతన్నలకు సహాయం చేయడం అనేది తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తామని, ఈ గొప్ప సేవా యజ్ఞంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డైరెక్టర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పరిశుభ్రంగా మిడ్ డే మీల్ అందించాలి

### మండల విద్యాధికారి యన్. శంకర్



**మెదక్, అక్షిత బ్యూరో:** సదాశివపేట మండలంలోని ఎంపీపీఎస్ ఆత్మకూరు పాఠశాలను మండల విద్యాధికారి ఎన్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రుచికరమైన మరియు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనంను తయారు చేయాలని, మధ్యాహ్న భోజనం అందించే కార్మికులు శుభ్రతతో ఉండాలన్నారు. స్కూలు ఆవరణం పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని అదేవిధంగా స్కూలు ఆవరణలో ఎలాంటి మోరికి గుంటలు నీటి గుంటలు ఉండకుండా శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని హెచ్ఎం పాఠశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులకు పఠన సామర్థ్యాన్ని పరీక్షించడం జరిగింది.

# పోలీస్ యాక్ట్ అమలు

**శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం**

**అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు**

**జిల్లాఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెల మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ డి. జానకి శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నవంబర్ 1వ తేది నుండి 30వ తేది వరకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ - 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి ఒక ప్రకటనలో తెలిపారు. కావున మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహిం చరాదని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టకూడదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు పోలీసు విభాగానికి సహకరించవలసిందిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడ తాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



**కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపో వద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అన్నారు. శనివారం కొత్తకోట మండల పరిధిలోని కానాయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియ జేశారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్ర యించాలని తెలియజేశారు.

వరి ధాన్యం విక్రయిం చడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరి ంచాలని సూచిం చారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు.

వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహ కులకు సూచించారు.

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, డి సి ఓ రాణి ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## యశోద ట్రస్ట్ హాస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలి**

**పేదలకు నాణ్యమైన వైద్యం అందించి ట్రస్ట్ పేరు గడించాలి**





**కోదాడ అక్షిత ప్రతినిధి** చిలుకూరు నగరాలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో వైద్యశాల ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాసాని దశరథ యశోద ఏర్పాటుచేసిన యశోద ట్రస్ట్ హాస్పిటల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాల్లోని హాస్పిటల్స్ లో అందించే సేవలు తక్కువ ధరలకు గ్రామీణ ప్రాంతంలో అందించడం అభినందనీయమన్నారు. లాబా పేక్ష లేకుండా పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అమే అభినందించారు. కార్యక్రమంలో హాస్పటల్ నిర్వాహకులు కాసాని అశోక్, ఉపేందర్, మండల అధికారులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు టెక్నాలజీలకు దారి పవర్ బిఐ






**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో పవర్ బిఐ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభం లో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ పవర్ బిఐ అనేది మైక్రోసాఫ్ట్ సంస్థకు చెందిన శక్తివంతమైన టూల్ ఇది డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో సహాయపడుతుంది అని ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కూడా ఉపయోగించవచ్చు అని ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లకు మరియు డేటా విశ్లేషణలో ఆధునిక పద్ధతులు నేర్చుకోవడం మరయు ప్రాక్టికల్ హాండ్స్-ఆన్ అనుభవం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కంపెనీ ల లో రియల్-టైమ్ కేస్ స్టడీస్ కి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ హెడ్ ట్రైనింగ్ జగదీష్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులకు పవర్ బిఐ లో డేటా విశ్లేషణ విజువలైజేషన్ మరియు రిపోర్టింగ్ అనే అంశాలపై శిక్షణ ఉంటుందని భవిష్యత్తు అంతా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ సైబర్ సెక్యూరిటీ రంగాల్లో నడుస్తున్న ఈ తరుణంలో మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులు నూతన టెక్నాలజీలపై ఎప్పటికప్పుడు తర్ఫిదు పొందాలని నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్ గా సాధన చేసినప్పుడే అది ఉపయోగకరమని అన్నారు. డాక్టర్ జే. లక్ష్మి నారాయణ మాట్లాడు తూ ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు డేటా అనలిటిక్స్ లో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని గొప్ప అవకాశం. ఇది వారి భవిష్యత్తు కెరీర్ అభివృద్ధికి మరియు ప్రాంగణ నియామకాలలో ఎంపికవడానికి ఎంతగానో ఉపయోగప డుతుందని అన్నారు. ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు కంపెనీలలో రియల్ టైం ప్రాక్టీస్ చేసిన అనుభవాన్ని కూడా పొందవచ్చు అన్నారు. కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ పవర్ బిఐ ప్రొఫెషనల్ నైపుణ్యాలు డేటా అనలిటిక్స్ బిజినెస్ ఇంటెలిజెన్స్ రంగాల్లో విద్యార్థులకు కొత్త అవకాశాలు మల్టీ నేషనల్ కంపెనీలు కల్పిస్తున్నాయని ఈ శిక్షణా వర్క్ షాప్ ద్వారా విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా రూపొందించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ చార్యులు డాక్టర్ ప్రణతి డాక్టర్ జ్యోతి శ్రీ కుమార్ పాల్గొన్నారు.

## పిడిఎస్ యు ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో 23వ మహాసభ



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను ఉదృతం చేద్దాం. మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం అని పిడిఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అమర్లపూడి శరత్ పి లుపునిచ్చారు. పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలో జరిగిన మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్య మాలను ఉదృతం చేయాలని అమర్లపూడి శరత్ పి డి ఎస్ యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు. శనివారం పి.డి.ఎస్.యు. సత్తుపల్లి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీ నందు జిల్లా నాయకులు షిలార్ పాషా అధ్యక్షతన కాలేజీ 23వ మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ భూమి, భుక్తి ,విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ ,పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరులైన వీరుల ప్రాణత్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. విప్లవకారులు మరణించి నప్పటికీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటాల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని తెలిపారు. 78 సంవత్సరాల భారత పార్లమెంటరీ పాలన ప్రజలకు కనీస మౌలిక సదుపాయా లు కల్పించలేక పోయిందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, అరికట్టలేక పోయారని, ప్రజలకు కనీసం అంతరాలు లేని ఉచిత విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ దళిత ,గిరిజన ,బడుగు, బలహీన పేద వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నా రు. రాష్ట్రంలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల మాటేమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని విద్యార్థి లోకానికి పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.కాలేజీనాయకులు. మనీషా,హసీనా, మానస,పల్లవి, మాధురి, అలేఖ్య,శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.